అభివృద్ధి ఫలాలు సమంగా అందాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-గార: నగరంలోని గల స్థానిక ఎన్ఆర్ దాసరి క్రాంతి భవన్లో జాతీయ జెండా రెపరెపలాడింది. 77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో సిపిఐ శ్రీకాకుళం నగర సహాయ కార్యదర్శి కొమర భాస్కరరావు త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎందరో త్యాగధనులు సాధించి పెట్టిన స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రతీకగా జాతీయ జెండాకు వందనం చేసి జనగణమన గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ 77 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఉద్యమ స్ఫూర్తితో మరెన్నో సాధించుకున్నామని, ఇంకా జాతి నిర్మాణం కోసం సాధించుకోవలసిన వాటిపై రాజకీయ, పాలక పార్టీలు దృష్టి సారించాలని అన్నారు. కుల, మత, వర్గ, ప్రాంతీయ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు సమంగా అందించగలిగినప్పుడే స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తి ప్రతి ఒక్కరిలోనూ మరింతగా వెల్లివిరుస్తుందని అన్నారు. నేటి భావి భారత పౌరులకు నాటి స్వాతంత్ర్య ఉద్యమ పరిణామాలు, అమరుల త్యాగాలు, నాడు అవలంబించిన వ్యూహాలు, శాంతియుత మార్గాల గురించి వివరించి చెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. సిపిఐ పార్టీ టౌన్ సహాయ కార్యదర్శి కొమర భాస్కరరావు మాట్లాడుతూ భారతదేశంలో మొగల సామ్రాజ్యం ఉన్నప్పటికీ బ్రిటిష్ వారు, మొగాళులను ఓడించి భారతదేశాన్ని క్రమ క్రమంగా ఆక్రమించుకొని, భారతీయులను బానిసలుగా చేసుకొని పీడించే వారని అన్నారు. 1857 మే 10న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, ఉత్తర గంగా మైదానంలోను, మధ్య భారతంలోనూ పౌర తిరుగుబాటుగా పరిణమించి, వైఫల్యంతో ముగిసినప్పటికీ భారతీయులలో ఒక స్ఫూర్తిని నింపిందని తెలిపారు. బ్రిటీష్ ఇండియా ఆఖరు గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ 1948లో నిర్ణీతమైన స్వాతంత్ర్య దినాన్ని ముందుకు జరుపుతూ 1947 ఆగస్టు 15న జరగాలని నిర్ణయించారనీ, రెండవ ప్రపంచయుద్ధం జపాన్ లొంగుబాటుతో ముగిసిపోయిన రోజు ఆగస్టు 15 కావడంతో భారత స్వాతంత్ర్యానికి దానిని బాటన్ ఎంచుకున్నారని తెలిపారు. సిపిఐ పార్టీ శ్రీకాకుళం నగర కార్యదర్శి డోల శంకరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సంపాదించుకొని 77 సంవత్సరాలు కావస్తున్నా భారతదేశ అభివృద్ధి చెందిన జాబితాలో చేరకపోవడం దురదృష్టకరమని, ఇది కేవలం పాలకుల నిర్లక్ష్య కారణంగానే జరిగిందనేది నగ్న సత్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు నిమ్మాడ కృష్ణమూర్తి, సింతు యర్రయ్య, రైతు సంఘం నాయకులు పంచి రెడ్డి అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బలగ రామారావు, పట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పనిమనిషి హత్య!

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: నగరంలలో గల పెద్దపాడు రోడ్డులోని వీరన్న షెడ్డుకు పక్కనే ఉన్న డాక్టర్ గొల్లంగి జగన్నాథం ఇంట్లో పనిమనిషి తాళ్లవలస రాజు(30) సోమవారం అర్ధరాత్రి హత్యకు గురైంది. 20 ఏళ్లుగా డాక్టర్ ఇంట్లో పని మనుషులుగా పని చేస్తున్న చిట్టెమ్మ, రాజులు మధ్య జరిగిన వివాదం హత్యకు దారి తీసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. యజమాని కుటుంబంలో సభ్యులంతా వైద్యులు కావడంతో వైజాగ్‌లో ఉంటున్నారు. జగన్నాథం కుమారుడు వారంలో ఒక రోజు స్థానికంగా ఒక క్లినిక్‌కు వచ్చి వెళుతుంటారు. వైద్యుడు వచ్చిన రోజు మాత్రమే విశ్రాంతి తీసుకోవడానికి వచ్చి, సాయంత్రం విశాఖకు వెళ్లిపోతుంటారు. ఇంటిని చూసుకోవడానికి, శుభ్రపరచడానికి ఇద్దరు పని మనుషులు 20 ఏళ్లుగా పనిచేస్తూ యజమాని ఇంట్లోనే ఆశ్రయం పొందుతూ ఇంటి సపర్యలు చేస్తున్నారు. సోమవారం ఇద్దరు పనిమనుషుల మధ్య జరిగిన వివాదం కారణంగా చిట్టెమ్మ రోకలిబండతో రాజు తలపై మోదడంతో ఇంటి హాల్లోనే కుప్పకూలిపోయింది. రాజు మృతి చెందడంతో ఉదయం చిట్టమ్మ విశాఖలో ఉన్న యజమానికి ఫోన్ చేసి రాజును ఎవరో కొట్టి చంపారని సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. యజమాని శ్రీకాకుళం రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి డీఎస్పీ శృతి, సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ విజయకుమార్ చేరుకొని పరిశీలించారు. చిట్టెమ్మ పొంతన లేని సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. చిట్టెమ్మకు వివాహమై భర్తకు విడాకులు ఇచ్చినట్టు తెలిసింది. మృతురాలు రాజుకు తల్లిదండ్రులు లేకపోవడంతో ఊహ తెలిసినప్పటి నుంచి డాక్టర్ ఇంటిలోనే పనిమనిషిగా స్థిరపడిపోయింది. వీరిద్దరూ కలిసి సుమారు 20 ఏళ్లుగా పని చేస్తూ ఆ ఇంట్లోనే ఉంటున్నట్టు స్థానికులు చెబుతున్నారు. వీరిద్దరితోను సంబంధం నెరుపుతున్న ఓ వ్యక్తి వల్లే ఇద్దరి మధ్య వివాదం జరిగి హత్యకు దారి తీసినట్టు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చి కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

గోకర్ణపల్లిలో ఇంటింటి సర్వే పురోగతిపై తహసీల్దార్ ఆగ్రహం

విశాలాంధ్ర-పొందూరు : మండలం గోకర్ణపల్లి గ్రామంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలమేర కు అత్యంత ప్రతిష్టాత్మకంగా, పగడ్బందీగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేపై నిర్లక్ష్యం ప్రదర్శించడం పై గోకర్ణపల్లి బిఎల్వోలపై తహసీల్దార్ వైవీ ప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తారు. మంగళవారం గోకర్ణపల్లి సచివాలయంలో సర్వేతీరుపై సమీక్ష నిర్వహించారు. రీసర్వే ప్రారంభమై 25 రోజులు దాటినా ఇంకా కేవలం 15 శాతం సర్వే కావడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన తహసీల్దార్ వీరిపై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిం చనున్నట్లు చెప్పారు. బిఎల్వోలు, బిఎల్ఎలతో కలిసి సర్వే నిర్వహించారు. నిర్ణీత గడువు లోగా సర్వే పూర్తి కాకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. లోలుగు 32 వ బూత్ బిఎల్‌లో సర్వేపై నిర్లక్ష్యం ప్రదర్శించడంపై మెమో జారీచేస్తామన్నారు.

మైనర్ బాలికపై 60 ఏళ్ల వ్యక్తి అత్యాచారయత్నం

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రంలోని ఒక గ్రామానికి చెందిన 8 ఏళ్ల వయస్సు గల నాలుగో తరగతి చదువుతున్న బాలికపై 60 ఏళ్ల వయస్సు గల వ్యక్తి అత్యాచారయత్నం ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

18న జరుగు బస్సుయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గార: రాష్ట్రాన్ని కాపాడండి - దేశాన్ని రక్షించండి అంటూ ఈనెల 17వ తారీకు నుంచి సెప్టెంబర్ 8వ తారీఖు వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు యాత్రలో భాగంగా ఆగస్టు 18వ తారీఖున శ్రీకాకుళంలో జరగనున్న బస్సుయాత్రను జయప్రదం చేయాలంటూ సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి పిలుపునిచ్చారు. ఈ మేరకు శ్రీకాకుళం నగరంలోని దాసరి నాగభూషణ్ క్రాంతి భవన్లో మంగళవారం సంబంధిత గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ఈనెల 18వ తారీఖున సిపిఐ రాష్ట్ర, జాతీయ నాయకులు శ్రీకాకుళానికి బస్సు యాత్రగా తరలివస్తున్నారని, దీన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. యాత్రలో భాగంగా మొదటగా ఈ నెల 17వ తారీఖున విశాఖపట్నంలో మొదలైన బస్సుయాత్ర శ్రీకాకుళం నుంచి మన్యం జిల్లా మీదుగా తిరుపతి వరకు కొనసాగుతుందని అన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులు తమ విలువైన సమయాన్ని వెచ్చించి రాష్ట్రంలో వైసిపి, కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ తమ సందేశాన్ని అందివ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ శ్రీకాకుళం నగర కార్యదర్శి డోల శంకరరావు, నగర సహాయ కార్యదర్శి కొమర భాస్కరరావు, ఏఐటియుసి జిల్లా గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు, నక్క రాజా తదితరులు పాల్గొన్నారు.

యువతి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్/ఎచ్చెర్ల : మండలంలోని కొంగరం గ్రామం సమీపంలోని మామిడి తోటలో మంగళవారం ఉదయం గుర్తు తెలియని యువతి మృతదేహం లభ్యమయ్యింది. ఎచ్చర్ల ఎస్ఐ వి సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 6 గంటల సమయంలో అటువైపు వెళ్లిన గ్రామస్తులు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. యువత వయస్సు 16 నుంచి 20 ఏళ్ల మధ్య ఉంటుంది, తెలుపు చాయితో ఉండి నాలుగు అడుగుల 10 అంగుళాలు ఉంటుందని నీలం గులాబీ రంగుతో చెక్ డిజైన్ తో టాప్ పూలు డిజైన్ గల తెలుపు షర్టు ధరించింది. మృతురాలు నోటి నుంచి నురగలు బయటకు కనిపిస్తుండగా పీక భాగంలో తాడుతో నులిపినట్లు గుర్తించారు. వేరే ప్రాంతంలో ఈ యువతని హత్య చేసి ఎవరికి అనుమానం రాకుండా కొంగరం తోటల్లో పడేసినట్లు తెలిసింది. మృతురాలి వివరాలు సాయంత్రం వరకు తెలియ రాకపోవడంతో ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి కానట్లు పోలీసులు భావిస్తున్నారు. డి.ఎస్.పి శృతి సిఐ ఆదాం ఎస్ ఐ సత్యనారాయణ సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. అలాగే క్లూస్ టీం సంఘటన స్థలాన్ని సందర్శించింది.

అందవరం వద్ద కూలిపోయిన వంతెన

విశాలాంధ్ర-జలుమూరు : మండలం అందవరం గ్రామం వద్ద వంశధార కాలువపై ఉన్న వంతెన సోమవారం రాత్రి కూలిపోయింది. వంశధార నది నుంచి పరిమితికి మించిన బరువుతో ఇసుక లారీ వెళ్లడం వలన కాలువ వంతెన కూలిపోయిందని స్థానికులు చెబుతున్నారు. ఇసుక లారీలతో వంతెనకు ప్రమాదం పొంచి ఉందని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. అందవరం, పర్లాం, మాకివలస, రామకృష్ణాపురం తదితర 15 గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : 77వ స్వాతంత్ర్య దినోత్సవ జాతీయ జెండాను జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మంగళవారం ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక పాల్గొని గౌరవ

వందనం చేశారు. మైదానంలో పోలీసులు, హోం గార్డులు, ఎన్.సి.సి.కేడెట్లు నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఆయన చదివి వినిపించారు. అనంతరం కోటబొమ్మాళి మండలం తిలారు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధులు అప్పలరామయ్య భార్య మంత్రి అప్పలనరసమ్మ. అనంతరం న్యూ సెంట్రల్ స్కూల్ వారిచే మూడు రంగుల జెండా గీతంపైన 70 విద్యార్థులు, సంప్రదాయం నాట్యం గురుకులం, కల్లెపల్లి విద్యార్థులు నెత్తురు మరిగే ఎత్తర జెండా గీతంపైన 40 విద్యార్థులు, టిపిఎంహెచ్ స్కూల్ శ్రీకాకుళం వైభవం గీతంపైన 16 విద్యార్థులు, ఆర్.సి. యం. లయోలా విద్యార్థులుచే జయతు జయతు భారతం గీతంపై 18 విద్యార్థులు, కె.జి.బి.వి., లావేరు విద్యార్థులుచే పాడుదమా స్వేచ్ఛాగీతంపైన 15 మంది విద్యార్థులు, డా. బిఆర్ అంబేద్కర్ గురుకులం, పెద్దపాడు జిస్ పే మర్ మీటే లెహర్ హై జెండా (హిందీ సాంగ్) గీతంపైన 36 మంది విద్యార్థులు, ఐటిడిఎ వారి పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ థింసా (గిరిజన జానపద నృత్యం) గీతంపైన, కెజిబివి, గార వందేమాతరం మరియు దేశ్ మేరే గీతంపైన నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రసంసా పత్రాలు అందజేశారు. పౌర సరఫరాల శాఖ, గృహ నిర్మాణ శాఖ, విద్యా శాఖ(సమగ్ర శిక్ష), వ్యవసాయ శాఖ, డిఆర్డిఎ, జల వనరుల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వైయస్ ఆర్ ఆరోగ్య శ్రీ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, శానిటేషన్, అగ్నిమాపక శాఖలు శకటాలు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో న్యూ సెంట్రల్ స్కూల్, పియన్ కాలనీకి మొదటి బహుమతి, కెజిబివి గారకు రెండవ బహుమతి, టిపియం హెచ్ స్కూల్, శ్రీకాకుళంకు మూడవ బహుమతి లభించాయి. శకటాల ప్రదర్శనలో మొదటి బహుమతి పౌర సరఫరాల శాఖ, రెండవ బహుమతి గృహ నిర్మాణ శాఖ, మూడవ డిఆర్డిఎ బహుమతులు పొందాయి. వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, సమగ్ర శిక్ష, ఉద్యానవన శాఖ, గిరిజన సహకార సంస్థ, అగ్నిమాపక శాఖ, డిఆర్డిఎ, ఎపిఎంఐపి, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, చేనేత, జౌళీ శాఖ, అటవీ, తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన సందర్శించి వివరాలు అడిగి తెలుసుకొని పంచాయతీల్లో క్యాష్ లెస్ ట్రాన్సాక్షన్స్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం జనగణ మన గీతంతో ముగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ, శాసన మండలి సభ్యులు నర్తు రామారావు, మాజీ ఉప ముఖ్యమంత్రి, శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్, శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, కాపు కార్పొరేషన్ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్, డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, ఇన్ చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి మురళీకృష్ణ, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, ఆర్డీఓ బి. శాంతి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

రౌతుకు జిల్లా కలెక్టర్, మంత్రి బొత్స చేతుల మీదుగా అవార్డు

శ్రీకాకుళం టౌన్ : ఎండియూ ఆపరేటర్ల అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రౌతు సూర్యనారాయణ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవల విభాగం లో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు. అవార్డు పొందిన రౌతు సూర్యనారాయణకు పలువురు రాజకీయ ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలియజేశారు.

శ్రీకాకుళం: జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, ట్రైనీ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, ఇన్ చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి మురళీకృష్ణ, కలెక్టర్ కార్యాలయం వివిధ విభాగాల పర్యవేక్షకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత జిల్లా అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఎందరో మహానుభావులు త్యాగాల ప్రతిఫలమే ఈనాటి స్వాతంత్ర భారతదేశమని అలాంటి స్వాతంత్ర సమరయోధులు త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించాలని జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక పిలుపునిచ్చారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక జాతీయ పతాకాన్నీ ఆవిష్కరించి పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేసి, మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం స్వాతంత్ర్యం ఉద్యమంలో ఎందరో మహానుభావులు వారి ప్రాణాలు ఆస్తులు పోగొట్టుకొని భారతదేశానికి స్వతంత్రం తీసుకువచ్చారని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గుర్తు చేశారు. అలాంటి మహానుభావులు త్యాగాల స్మరించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె. తిప్పే స్వామి,

డిఎస్పీలు ఎస్.బాల రాజు, ఎస్. వాసు దేవ్, ప్రసాద్, డి.ప్రసాద్, విజయకుమార్, ఏవో గోపినాథ్ సీఐలు, ఆర్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

అరసవల్లిలో : స్థానిక డీసీసీ కార్యాలయం లో అధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి నేతృత్వాన తొలిసారి మహిళలతో జెండా వందనం చేయించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బి.వి.శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ శక్తి సూపర్ షీ పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెల్ల సురేశ్ మాట్లాడుతూ..మహిళా సాధికారికత కోసం పంద్రాగస్టు వేళ జెండా వందనం వారితోనే చేయించామని, పతాకావిష్కరణ చేయించాక, వారికి ఉన్న హక్కులపై అవగాహన కల్పించామన్నా రు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో శక్తి క్లబ్బులను ఏర్పాటు చేసి, మహిళా చైతన్యం కోసం పనిచేయనున్నా మన్నారు. దేశంలో అసమానతలు తొలిగించేందుకు ఈ శక్తి క్లబ్బులు పనిచేయనున్నాయని అన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రతినిధులు లఖినేని సాయి,కోల రామ సూరి రెడ్డి,ఇంకా డీసీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రణస్థలంలో : మండలంలో 77వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయా లతో పాటు మండలకేంద్రంలో ఉన్న రణస్థలం రైతు సేవా సహకార సంఘం ఎఫ్ఎస్‌సిఎస్ (సొసైటి సంఘం) ఆవరణలో అధ్యక్షులు కిల్లారి రమణ, స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ రాజేష్, ఎండిఓ కార్యాలయంలో ఎంపిపి పిన్నింటి రజిని సాయికుమార్,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కిరణ్‌కుమార్ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. దేశం కోసం తమ ప్రాణాలు అర్పించిన మహాను బావులను అందరము స్మరించుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పైడినాయుడు, త్రినాధరావు, సురేష్, అనీల్, ఎఫ్ఎస్‌సిఎస్ డైరెక్టర్స్ సూర్యనారాయణ, కన్నప్పడు, సిబ్బంది బి శ్రీధర్, పి.సూర్యనారాయణ, పి.శ్రీనివాసరావు, సంతు, జెడ్పీటీసీ సీతారామ్, ఎంఈవో త్రినాధరావు, వైకాపా నాయకులు వెంకటరెడ్డి, సత్యంనాయుడు, భాస్కరరావు, మానస తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో : ఎందరో త్యాగధనుల కీర్తి ప్రతిష్టలు మారువలేనివి అని జెడ్పిటిసి పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయుకులు (గోవిందరావు)లు అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంవద్ద, పీఏసీఎస్ కార్యాలయంవద్ద, హను మంతునాయుడు వైకాపా కార్యా లయం వద్ద ఆయా ప్రజా ప్రతినిధులు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేడు భారతీయులు ఇంత స్వేచ్ఛ స్వతంత్రముగా జీవించగలుగుతున్నారు అంటే మహాత్మా గాంధీ లాంటి ఎంతో మంది త్యాగాలు అని అన్నారు. సంతబొమ్మాళి, నౌపడ పోలీస్టేషన్‌ల వద్ద ఎస్ఐలు కె.మధుసూదనరావు, కిశోర్, తహశీల్దార్ కార్యాలయం వద్ద జె.చాలమయ్యలు, అలాగే బోరుభద్ర పంచాయతీలో సర్పంచ్ బుసకల లక్ష్మీ కాంతం, ఎంపీటీసీ చింతాడ జయచిన్నారావు, మేఘవరం, మరువాడ పంచాయతీ లలో సర్పంచ్‌లు పరపటి సునీత శ్రీనివాస్ రెడ్డి, సూరాడ ధనలక్ష్మీ దాసురాజు, ఎంపీటీసీ సూరాడ రాజారావు, భావనపాడు, మలగాం పంచాయతీలలో సర్పంచ్‌లు బుద్ధా మోహన్‌రెడ్డి, సూరాడ లక్ష్మీ వెంకటేష్‌లు జెండాలు ఎగురవేశారు. పాలతగాంలో సర్పంచ్ నక్కిట్ల అప్పన్న, జగన్నాధపురంలో, నౌపడ, నరసాపురం, లింగుడు పంచాయతీలలో జోగి రాములమ్మ, పిలక బృంద రవికుమార్ రెడ్డి, దుక్క భూషణ్ రెడ్డి, నారాయణలు జెండాలు ఎగురవేశారు. దండుగోపాలపురం, కోటపాడు పంచాయతీలలో మార్పు అశోక్ నాగభూషణరావు, కోట ఇందిర సతీష్‌లు జెండాలు ఎగురవేశారు. ఆయా కార్యక్రమంలో ఎంపిడిఓ సిహెచ్ ప్రేమలీల, ఈఓఆర్డీ శశిభూషణరావు, ప్రజాప్రతినిధులు, విద్యా కమిటీ చైర్మన్ లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలాసలో : పలాస కాశీబుగ్గలో మంగళవారం స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలాస కోర్టులో ఇన్చార్జి సివిల్ జడ్జి బేజా చక్రవర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కొమర దేవరాజు, అనిల్ రాజ్, కామేశ్వరరావు పట్నాయక్, టి.మురళీ, ఎస్ వి రమణ తదితరులు పాల్గొన్నారు. పలాస టిడిపి కార్యాలయంలో వద్ద మాజీ మంత్రి గౌతు శ్యాం సుందర శివాజీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, టిడిపి నాయకులు గాలి కృష్ణారావు, నాగరాజు, నవీన్, శాసనపురి మురళీ, మల్లా శ్రీనివాసరావు, అంబటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. పలాస తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎల్ మధుసూదన్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి నారాయణ, ఆర్ఐ నిరంజన్, వీఆర్వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌లో సిఐ శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాశీబుగ్గ పద్మనాభ పురం కాలనీ పాఠశాలలో వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు లఖినాన డిల్లీశ్వరరావు, బి ఓంకార్, తదితరులు పాల్గొన్నారు. పలాస మండలం బ్రాహ్మణ తర్ల బజార్ వీధిలో, పలాస పిఎసిఎస్ కార్యాలయం, కాశీబుగ్గ డిసిసిబి బ్యాంక్ వద్ద జాతీయ పతాకాన్ని పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ సిఈఓ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ దంతం వైకుంఠరావు, పూన కృష్ణమోహన్‌రావు, పూన రత్నాకర్, పిఎసిఎస్, డిసిసిబి బ్యాంక్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పలాస జూనియర్ కళాశాల, కాశీబుగ్గ సూర్యతేజ కళాశాల, విద్యావాహిని కళాశాల, పలాస హాస్పిటల్ సమీపంలో ఉన్న సచివాలయం, కాశీబుగ్గ లక్ష్మీ షాపింగ్ మాల్ వద్ద స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో దానేటి పద్మజీ కామేశ్వరరావు, పైల తిరుమలరావు, డబ్బీర్ నాగు, తదితరులు పాల్గొన్నారు. పలాస పిసిఎంఎ కార్యాలయం వద్ద పిసిఎంఎ అధ్యక్షులు మల్లా సురేష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి కెవి శివ కృష్ణ, కోశాధికారి పి రమాకాంత్ జీడి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో : టెక్కలి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం లో 77వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

నియోజకవర్గ ఇంచార్జ్ కణితి కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.అనంతరం మనకు

స్వాతంత్రం తెచ్చిన త్యాగమూర్తులను గుర్తు చేసుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ నాలుగు మండలాల నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రూ.30 వేలు పంపిణీ

వజ్రపుకొత్తూరులో : పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి 500పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా పరిషత్‌వైస్ చైర్మన్ పాలిన శ్రావణి శ్రీనివాసరావు, సర్పంచ్ పాలిన రమ్య చిరంజీవి తమ

సొంత నిధులతో నగదు పురస్కారాలు అందజేశారు. మంగళవారం గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా 6గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 5వేల రూపాయలు చొప్పున నగదుతో పాటు జ్ఞాపికను అందజేశారు. ప్రతిభగల విద్యార్థులకు తమవంతుగా ప్రోత్సహిస్తామని వారు భరోసా ఇచ్చారు. గోవిందపురం సచివాలయంలో సర్పంచ్ రమ్య చిరంజీవి ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు పాలిన తేజావతి, అమలపాడు సచివాలయంలో సర్పంచ్ దున్న రత్నం, బాతుపురం పాఠశాలలో సర్పంచ్ బత్తిని స్వజన లక్ష్మీనారాయణ, చైర్మన్ నీలకంఠం, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అప్పలస్వామి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణిఉదయ్‌కుమార్, పోలీసు స్టేషన్‌లో ఎస్.ఐ మధుసూధనరావు, ఎంపిడివో ఈశ్వరమ్మ, ఉపతహశీల్దార్ గిరి, ఆర్.ఐ పవిత్రలు పాల్గొన్నారు.

పలాసలో : శతాబ్దాలు పాటు పరాయి పాలనలో కొనసాగిన భారత దేశం 1947లో స్వాతంత్ర్యం పొంది 77 ఏళ్ళు పాటు ప్రజాస్వామ్య దేశంగా మనుగడ సాగించడం మానవాళి చరిత్రలోనే ఒక మహత్తర విజయమని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల

గిరిబాబు అన్నారు. మంగళవారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ప్రజాస్వామ్యం బలపడుతూ ప్రాశ్చాత్య ప్రజాతంత్ర సమాజం సరసన సమానంగా నిలబడిందని, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన్ననలందుకుంటుందని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్య సముపార్జన కోసం పోరాడి అమరులైన మహాత్మగాంధీ, సుభాష్‌చంద్రబోష్, బాల గంగాధర్ తిలక్, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు తదితరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. బ్రిటిష్ పాలకులు, జమీందారీ విధానాలకు వ్యతిరేకించి పోరాడి అమరులయిన త్యాగధనులు సేవలు నేటి తరం మననం చేసుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మీసాల సురేష్, కమిషనర్ నాగేంద్రకుమార్, ఎ.ఇ అవినాష్, కౌన్సిలర్ ప్రతినిధులు శిష్టి గోపి, బల్ల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్, అజయ్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కాశీబుగ్గలో : 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం డాక్టర్ కణితీస్ ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో ప్రిన్సిపల్ పైల జవహర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు

సాధించిన స్వాతంత్ర ఫలాలను నేడు అనుభవిస్తున్నామని, భవిష్యత్ తరాలకు వీరి చరిత్ర తెలియజేసేందుకు పాఠ్యాంశాల్లో నిక్షిప్తం చేయాలన్నారు. కార్యక్రమంలో రవి, శ్రీదేవి, కిశోర్, దామోదర్, చౌదరి, జగదీశ్వరరావు, నర్సింహమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎచ్చెర్లలో : ఎంతో మంది త్యాగదనుల కృషి ఫలితంగా వచ్చిన స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ విసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. వర్సిటీలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. సమాజ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాల వర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులకు వేరువేరుగా వివిధ అంశాలు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వర్సిటీలను బోధన, బోధనేతర సిబ్బందిని సత్కరించారు.

ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో... ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు జెండాను ఎవరు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సమైక్యత పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ముని రామకృష్ణ అకాడమిక్ డీన్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: ఆమదాలవలస పట్టణ పరిసర ప్రాంతాల్లో అటు ప్రభుత్వ ఇటు ప్రైవేటు ఆర్గనైజేషన్లు, సంస్థలలో మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. స్థానిక మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్ మణి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి సెల్యూట్ చేశారు. బార్ సోసి యేషన్ అధ్యక్షులు విజయలక్ష్మి భాయ్, న్యాయ వాదులు జండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవి సుధాకర్ జెండా ఎగురవేశారు. మండల పార్టీ కార్యాలయంలో ఎంపీపీ తమ్మినేని శారదమ్మ జెండా ఎగురవేసి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు అందరికీ సమపాలల్లో అందేటట్లు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తొగరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైసిపి నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్, శ్రీరామ్ మూర్తి విద్యార్థులకు బహుమతులు అందించారు. పట్టణంలోని కొన్ని పాఠశాలల్లో పాఠశాల కమిటీ చైర్మన్లు జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు.

అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: నగరంలోని గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. గాంధీ మందిర ప్రతినిధి బృందం జి.ఎస్. రామారావు, జామీ భీమశంకర్, పివిఎస్ రామ్మోహనరావు, మెట్ట అనంతభట్లు, కొంక్యాన మురళీధర్, పందిరి అప్పారావు, కొంఖ్యాన వేణుగోపాల్, మహీబుల్లా ఖాన్, కొమ్ము రమణమూర్తి, తర్లాడ అప్పలనాయుడు, కేఎస్ పట్నాయక్, పందిరి ప్రవీణ్ గాంధీజీకి పూలమాలలు వేశారు. అనంతరం 105 అడుగుల ఎత్తులో ఉన్న జాతీయ జెండాకు సెల్యూట్ చేసి జనగణమన గీతాన్నీ ఆలపించారు. భావితరాలకు స్వాతంత్రోద్యమ స్ఫూర్తి ని అందించేందుకు అందరూ పునరంకితం కావాలని.. త్యాగధనుల కీర్తి చాటి చెప్పాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జామిభీమశంకర్, పివిఎస్ రామ్మోహన్, కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ నగరంలో చారిత్రకంగా గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధుల స్మృతివనం నిలుస్తుందన్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజునే జిల్లా ఆవిర్భావ దినం కూడా కావడం ప్రతి సిక్కోలువాసి గర్వించాలన్నారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో : స్వాతంత్ర్య సమరయోధుల త్యాగనీతిని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని, మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభాయ్‌పటేల్, పండిట్‌నెహ్రూ వంటి ఎందరో మహాను బావులు పోరాటాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్య ఫలితాలు అందరికీ అందేలా కృషి చేయాలని మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం అవరణలో

ఉన్న గాంధీ విగ్రహానికి ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఎస్. ఎల్.వి.ప్రతాప్, సంపతిరావు హేమసుందరరాజులు ఉన్నారు. అలాగే మేజరు పంచాయతీ పరిధిలో సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు బోయిన నాగేశ్వరరావులు జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్ధులకు స్వీట్స్ పంపిణీ చేశారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయం వద్ద పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి ఆవిష్కరించారు. కాగా జిల్లా నీటియాజమన్య సంస్థ ద్వారా చీపుర్లపాడు పంచాయతీ టిడికలపాడు గ్రామ సమీపంలోగల యర్రబందలో అమృతసరోవరం వద్ద సర్పంచ్ నేతింటి అప్పలస్వామి చిన్నమ్మడు, మండల విప్ బొడ్డు అప్పన్న పతాకావిస్కరణ చేశారు. అలాగే కోర్టు అవరణలో జూనియర్ సివిల్ జడ్జి డి. భరణి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ షేక్‌మహ్మద్ అలీ, స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, నాయకులు, కార్యకర్తలుతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. కాగా శారదగోవిందరాజులు బోయిన జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో బోయిన గోవిందరాజులు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, సచివాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అధికారులకు 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యనారాయణ చేతులు మీదుగా మంగళవారం శ్రీకాకుళంలో అవార్డులు అందజేశారు. అందులో భాగంగా కోటబొమ్మాళి సివిల్‌సప్లై డిప్యూటీ తహసీల్దార్ కె. రాము, సరియాపల్లి పంచాయతీ కార్యదర్శి బి. నరేష్, కోటబొమ్మాళి రిసర్వే డిప్యూటీ తహసీల్దార్ పి.శ్రీనివాస్‌కు, దంత సచివాలయంకు చెందిన వ్యవసాయశాఖ సహాయకులు ఎస్. ఢిల్లేశ్వరరావులు విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ చేతులు వీరు ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. వీరికి స్థానిక తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్‌లు అభినందనలు తెలియజేశారు. కాగా జిల్లాలోనే మండలం లఖందిడ్డి సచివాలయం-1 ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన సచివాలయంగా ఎంపిక కావడంతో స్థానిక ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరావు, లఖందిడ్డి, గంగరాం సర్పంచులు బమ్మిడి గణపతిస్వామి , పేడాడ వెంకటరావులు సచివాలయ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు

మందసలో : మండలంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులు మంగళవారం ఘనంగా జరిగింది. స్థానిక ఎంపిడివో కార్యాలయం వద్ద ఎంపిపి డొక్కరి దానయ్య, తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉప తహశీల్దార్ విజయలక్ష్మీ, పోలీసుస్టేషన్ వద్ద ఎస్.ఐ వై.రవికుమార్, పితాతొళి సచివాలయం వద్ద, మందస సచివాలయం వద్ద కన్వీనరు చింతాడ గణపతి పతాకావిష్కరణలు చేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సవర చంద్రమ్మ, ఎంపిడివో వి.తిరుమలరావు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా సమరయోధుల జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు బబ్లు సాహు, దుర్యోధన, సోమేశ్వరరావు, నాగభూషణరావు, నీలావతి, నరేష్‌లు పాల్గొన్నారు.

సోండిపూడిలో ట్రిబుల్ ఐటి సాధించిన విద్యార్థులు తెలుకల ఈశ్వరి, మల్లారెడ్డి యుగంధర్, యానాది యతీష్‌చంద్రలకు మీస్కా షణ్ముఖరావు జ్ఞాపార్థం 15వేల రూపాయల నగదు బహుమతి, స్వేచ్ఛా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారు 10వేల రూపాయలు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనీల్ సాల్మాన్‌రాజు, సర్పంచ్ నళిని, శ్రీనివాసరావు ఉపాధ్యాయులు అప్పారావు, కరుణాకర్, నారాయణరావు, చంద్రశేఖర్, వెంకటరమణ, చంటిబాబు, ఎస్.విజయ్, తులసిదాస్, ఇంద్రలు పాల్గొన్నారు.

మేడిమికి ఉత్తమ సేవల అవార్డు: ప్రభుత్వ ఉద్యోగిగా తాను అందించిన సేవలు గుర్తింపులు తీసుకొస్తాయన్న దానికి నిదర్శనమే ఉద్యనవన సహాయకునిగా సేవలు అందించిన మేడిమి శంకరరావుకు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. సీతంపేట ఐటిడిఎ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పి.వో కల్పనకుమార్ అందజేశారు.

సోంపేటలో : ఎంతో మంది మహానుభావుల త్యాగ ఫలం స్వాతంత్ర్యం అని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహానుభావుల స్ఫూర్తితో మనమంతా ఈ సమాజాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు.

సోంపేట మేజర్‌పంచాయతీ ఈఓ వరప్రసాదరావును స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యన్నారాయణ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ వరప్రసాదరావును స్థానిక సర్పంచ్ ప్రభావతమ్మ, ఉపసర్పంచ్ వెంకటరమణ, వార్డు మెంబర్లు, ఎంపీటీసీ సభ్యులు అభినందించారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో... సోంపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అధ్యక్షుడు దుద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. 77 అడుగుల పొడవైన జాతీయ జెండాతో రోటరీ ప్రతినిధులు, సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని సోంపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ భవనంపై శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని

ఆవిష్కరించారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో 500 బైక్స్ స్టిక్కర్లు అంటించి స్వాతంత్ర్య అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. నిరుపేద వర్గాలకు చెందిన 40 మంది మహిళలకు రెండు నెలలకు సరిపడేలా నిత్యావసర సరుకుల కిట్లును అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విశ్రాంత వైద్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ, రోటరీ కార్యదర్శి పి.వి.కృష్ణారావు, కొంచాడ కిరణ్‌కుమార్, రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బారువలో : ఇండియన్ ఫార్మర్స్, సోల్జర్స్, స్టూడెంట్స్

ఫౌండేషన్ వ్యవస్థాపకులు దున్న నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ సాధించిన విద్యార్థులకు సానా రాజేష్‌ఖన్నా, రవి పాణిగ్రాహి, రాము పాణిగ్రాహి, జనార్ధనస్వామి, దున్న సత్యం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

సోంపేట పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో గత ఏడాది 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన చల్లా హాసిని అనే విద్యార్థినికి జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద ముందుగా ఇచ్చిన హామీ మేరకు 10వేల రూపాయలను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందజేశారు. అలాగే ఆమె స్వగ్రామం పలాసపురంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన కిల్లి నిర్మితకు 5వేల రూపాయల నగదును జెడ్పీటీసీ తడక యశోద అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

త్యాగధనుల వారసులు మీరు...

ఎల్ఎన్‌పేటలో : కస్తూర్బాగాంధీ పాఠశాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిపి రెడ్డి జ్యోతి లక్ష్మి, జడ్పిటిసి కిలారి త్రినాధం, సర్పంచ్ ముగడ

దివాకర్, కస్తూర్బా పాఠశాల ఎస్.ఓ. వెంకటంబికలను జాతీయ జెండాను మంగళవారం వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి బాటలో నడవాలని వారు పిల్లలకు హిత భోధ చేశారు. అనంతరం వారి చేతుల మీదుగా పిల్లలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈకార్యక్రమంలో కరణం సింహాచలం స్కూల్ టీచర్లు, కె.సునీత, స్వర్ణలత మాలతి, సాయిప్రసన్న లైన్స్‌క్లబ్ వైస్ ప్రెసిడెంట్, దివ్యాంగుల సంఘ రాష్ట్ర నాయుకులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లయన్ డా।।ఎం.కె మిశ్రోతదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : నేడు మనం అనుభవిస్తున్న

స్వేచ్ఛా స్వాతంత్ర్యం నాటి ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితం అని వారు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్ర్యం సాధించారని, 77 ఏళ్ల కాలంలో ఎన్నో విజయాలు మరెన్నో మార్పులు సామాజిక ఆర్ధిక అంశాలలో చోటు చేసుకున్నాయని ఆంధ్ర ప్రదేశ్ బీసీ న్యాయవాదుల అసోసియేషన్ నాయకులు అన్నారు. మంగళవారం నగరంలో ఎపి బీసీ న్యాయవాదుల అసోసియేషన్ కార్యాలయంలో వారు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎపి బీసీ న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షులు, ఆగూరు ఉమామహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి, చౌదరి లక్ష్మణ రావు, శ్రీకాకులం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ యెన్ని సూర్యరావు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపి బీసీ న్యాయవాదుల అసోసియేషన్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, పాలిశెట్టి మల్లిబాబు, బీ.పీ. రమణ తదితరులు స్వాతంత్ర్య దినోత్సవ నేపధ్యాన్ని వివరించారు.

కవిటిలో : స్వతంత్రం వచ్చి 77 వసంతాలు పూర్తి

చేసుకున్న సందర్భంగా పంద్రాగస్టు వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు వద్ద పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బెందాలం అశోక్ ప్రగడ పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొని జండా ఎగరవేశారు. మండలంలోని లండారిపుట్టుగ సచివాలయం వద్ద స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు 77వ స్వతంత్ర వేడుకల్లో పాల్గొని పథకావిష్కరణ చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కడియాల పద్మా ప్రకాష్ పతాకావిష్కరణ చేశారు.తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ పి శేఖర్ పతాకావిష్కరణ చేశారు.కవిటి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై కె రాము పతాక ఆవిష్కరణ చేశారు.కవిటి మేజర్ పంచాయతీ వద్ద సర్పంచ్ పూడి లక్ష్మణరావు పతాకావిష్కరణ చేశారు. జగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, సచివాలయం వద్ద స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్, కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉషోదయ యువజన సంఘం వద్ద ఉషోదయ యువజన సంఘ అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్ చేతుల మీదుగా పతాకావిష్కరణ చేశారు. సంఘంమండలంలోని వివిధ పాఠశాలల్లో ఆయా గ్రామాల సర్పంచులు పతాకావిష్కరణ చేపట్టారు.బెజ్జిపుట్టుగ లో సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి పతాకావష్కరణ చేశారు. దూగానపుట్టుగ గ్రామంలో సర్పంచ్ దూగాన భద్రాచలం పతాక ఆవిష్కరణ చేశారు. మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ లలితా సాహు పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజ్ సాహు పతాకావిష్కరణ నిర్వహించారు. శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల వద్ద బి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని పతాకావిష్కరణ నిర్వహించారు. కవిటి ఒరియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా 10వ తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థిని సొంబరి బెహరాకు యు సి హెచ్ పట్నాయక్ మెమోరియల్ టోపీను ఆర్థిక సహాయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు సి హెచ్ పట్నాయక్ కుమారుడు లింగరాజు ప్రసాద్ పట్నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలలో నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

హిరమండలం: మండలంలో మంగళవారం 77 వ స్వాతంత్ర దినోత్సవసందర్భంగా పంచాయతీ కార్యాలయల్లోను, సచివాలయల్లో, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో, జూనియర్ కళాశాల ల్లో తదితర ప్రభుత్వకార్యాలయల్లో మూడు రంగులజాతీయ జెండా ను

ఎగుర వేశారు, ఈసందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ అవార్డములో ఎంపీపీ తూలుగు మేనక, తహసీల్దార్కా ర్యాలయ అవార్ములో తహసీల్దార్ బి మురళీ మోహన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ జి నారాయణ మూర్తి. ఎం ఆర్ సి కార్యాలయంలో ఎం ఈ ఓ 2 తూలుగు షణ్ముఖరావు, హిర మండలం మేజర్ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ దేవుదల సుందరమ్మ పోలయ్య, పిఎసిఎస్ కార్యాలయం లో అధ్యక్షులు అంద వరం వెంకట్ సురేష్ లు జాతీయ జెండా ను ఎగుర వేసారు, శ్రీరామేశ్వరి డిగ్రీ కళాశాల లో కరస్పాండెంట్ రెడ్డి గోపాల్ రావు, హిర మండలం ప్రభుత్వఉన్నత పాఠశాల లో పి ఎం సి చైర్మన్ గొర్లె కృష్ణ వేణి, హిర మండలం శాంతిని కేతన్ స్కూల్ లోకరస్పాండెంట్ పొంద్రాటి ప్రసాద్ రావు విద్యా ర్థులు ఉపాధ్యాయులు తో కలిసి మూడు రంగులు జెండా ను ముచ్చటగా ఎగురు వేశారు,కేజీబీవీ పాఠశాల లో సర్పంచ్ డి సుందరమ్మ జెండాఎగురవేశారు, హిర మండలం పిహెచ్ సి లో వైద్య సిబ్బంది తో కలిసి వైద్యుది కారి సి హెచ్ సాయి గీత జెండా ఎగుర వేశారు, మండలం నకు చెందిన కేజీబీవీ పాఠశాల ఎస్ ఓ ఎస్ కృష్ణ వేణి, డిప్యూటీ తహసీల్దార్ బి వి రమణ, వైద్యధికారి డా సి హెచ్ సాయి గీత. కానిస్టేబుల్‌ఎం మన్మధరావు అవార్డు లు స్వతంత్ర దినోత్సవసందర్భంగా పురస్కార అవార్డు లు అందుకున్నారు.

అరసవల్లి: బ్రిటీష్ వారి దాస్య సంకెళ్ల నుంచి దేశాన్ని కాపాడడానికి ఆనాటి వీరులు చూపిన త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యం అని ప్రముఖ సామాజిక, వ్యాపార వేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలి స్వాతంత్ర్య కాంక్షను నెరవేర్చారని గుర్తుచేశారు. ఆ మహనీయుల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఆనాటి స్వతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలని ఆకాంక్షించారు. భావితరాలకు స్వాతంత్రోద్యమ స్ఫూర్తి ని అందించేందుకు అందరూ పునరంకితం కావాలని.. త్యాగదనుల కీర్తి చాటి చెప్పాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో యువత, చిన్నారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జలుమూరులో : మండలంలో పలు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో త్రివర్ణ పతాకం ఎగురవేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జెడ్పీటీసీ మెండ విజయ శాంతి ఎగురవేశారు. ఎండీవో కార్యాలయంలో ఎంపీపీ వాన గోపి, తదితర కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. స్వాతంత్ర్యం కోసం అశువులుబాసిన నాయకులను

గుర్తు చేసుకున్నారు. వారి త్యాగాలే నేటి స్వాతంత్ర్యం ఫలాలు అని గుర్తు చేసుకున్నారు. వారి అడుగుజాడల్లో మనమంతా నడవాలని అన్నారు.

మెళియాపుట్టిలో : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంగళవారం కార్యాలయాలు విద్యాసంస్థలు తదితర దగ్గర జాతీయ పతావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయం, తదితర దగ్గర త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యానికి ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకున్నారు. తహసిల్దార్, ఎంపీడీవో, ఈవో పి ఆర్ డి, ఏపిఎం, ఇతర శాఖ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పొందూరులో : మండలంలో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ

వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రవేటు విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలలో మువ్వన్నెల జాతీయజెండా రెపరెపలాడింది. మండల కేంద్రంలో జ్యుడీషియల్ కోర్టులో న్యాయమూర్తి జస్టిస్ బి. జ్యోత్స్న, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి, మేజర్పంచాయతీలో సర్పంచ్ ఆర్, లక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, వైవి ప్రసాద్, పోలీస్ స్టేషన్లో ఎస్సై లక్ష్మణరావు, పిఎసిఎస్ కార్యాలయంలో అధ్యక్షులు కె. రమణమూర్తి, ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ బి. సునీల్ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లో ఏఎంసీ చైర్మన్లు కార్యాలయాల్లో అధికారులు జెండా ఎగురవేశారు.

టెక్కలిలో : టెక్కలి బీజేపీ కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గం బీజేపీ నాయకులు డా. హనుమంతు ఉదయ్ భాస్కర్, జనసేన నాయకులు కూరాకుల యాదవ్ ఆధ్వర్యం లో 77వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా

నిర్వహించారు. ముందుగా జాతీయ జెండా ఎగురవేసి పలువురు వక్తలు ప్రసంగించారు. జనసేన నాయకులు యాదవ్ మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, ప్రాంతీయ అసమానతలు తొలగించాలని, స్వతంత్ర ఫలాలు భావితరాలకు అందివ్వాల్సిన భాద్యత మనపై వుందని, రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలవటానికి తనవంతు కృషి చేస్తామని అన్నారు. మాజీ సర్పంచ్ నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలకి ప్రతిరూపం ఈనాటి మన భారతదేశ స్వాతంత్రమని అన్నారు. ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ సుదీర్ఘమైన 200 సంవత్సరాల బ్రిటీష్ పాలన తరువాత దేశాన్ని విడిచి వెళ్ళినప్పటికి వారి మూలాలు చట్టాలరూపంలో, పార్లమెంట్ భవనం రూపంలో, ఆర్టికల్ 370, 35 (ఎ) రూపంలో దేశంలో మిగిలివుండటాన్ని ఖండించి ప్రధానమంత్రి తగిన విధంగా చర్యలు చేపట్టి భారతదేశ విలువలను అంతర్జాతీయ స్థాయిలో

ఇనుమడింపజేయటం నరేంద్ర మోదీ అంకితభావానికి నిదర్శనం అన్నారు. తొమ్మిది సంవ్సరాలుగా మోదీ పరిపాలన భారత దేశం స్థితి గతులను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని అన్నారు. 2024 ఆగస్ట్ 15 వ తేదీన ఎర్రకోటపై 11వ సారి జాతీయ జెండా ఎగురవేసి స్వతంత్రభారతదేశంలో అత్యధికసార్లు జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మొదటి ప్రధానిగా నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. తదుపరి జాతీయ గీతాలు ఆలపించి, మిఠాయిలు పంచిపెట్టి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు జన సైనికులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, మాజీ సైనికులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: ఎంతో మంది త్యాగదనుల కృషి ఫలితంగా వచ్చిన స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. వర్సిటీలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. సమాజ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాల వర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులకు వేరువేరుగా వివిధ అంశాలు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వర్సిటీలను బోధన, బోధనేతర సిబ్బందిని సత్కరించారు.

- ట్రిబుల్ ఐటీ క్యాంపస్‌లో... ట్రిబుల్ ఐటీ క్యాంపస్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు జెండాను ఎవరు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సమైక్యత పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ముని రామకృష్ణ అకాడమిక్ డీన్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ

ఫలితాలను నేటి తరం అనుభవిస్తుందని, పోరాడి సంపాదించుకున్న స్వాతంత్ర్య భారతంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో సామాజిక అసమానతలు రూపు మాపి సమ

సమాజ స్థాపనకు విస్తృతమైన కృషి జరగాల్సివుందని జూనియర్ సివిల్ జడ్జి పి.పరేష్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను జూనియర్ సివిల్ జడ్జి ఆవిష్కంచారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.దేవరాజు, ఎస్పీ సాహు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర చంద్ర ప్రసాద్, పట్టణ రూరల్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు కె.గోవిందరావు, రమేష్, గురుమూర్తి, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది జాతీయ జెండాకు గౌరవ వందనాన్ని సమర్పించారు. తహశిల్దార్ కార్యాలయంలో ఉపతహశిల్దార్లు గురుప్రసాద్, శ్రీహరిల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ పతాకావిష్కరణ జరిపారు. మున్సిపల్ కమీషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్పీపి బోర పుష్ప, పోలీస్ కార్యాలయంలో సి.ఐ, జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సి.ఈ.ఓ జోహార్‌ఖాన్, శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో దక్కత క్రిష్ణమూర్తి, వెంకటేశ్వర కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ గోరు డిల్లేసు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వి.ఎన్.ఎం ఫౌండేషన్ ప్రతినిధులు జాన్ వికాష్, రమ్య దంపతులు, ప్రతి గోపాలరావులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బెల్లుపడాలో రైతు సంఘం, ఆటోయూనియన్‌ల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేసారు.

ప్రభుత్వ కాలువను పంచేసుకున్నారు..!

నాలుగు దిశల నాయకుల చేతుల్లో కాలువ స్థలం కబ్జా..?

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వపరంగా ఉన్న స్థలాలు, భూములు, కాలువలు, చెరువులకు రక్షణ లేకుండా పోతోంది. ఎక్కడికక్కడ ప్రభుత్వ స్థలాలు కబ్జాలు జరుగుతున్నాయి. భూ ఆక్రమణదారులు ఏ పార్టీ అధికారంలోకి ఉంటే ఆ పార్టీలో చేరి అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఇటువంటి భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే కోవలో పలాస ఆర్టీసి డిపో సమీపంలో గల సుమారు 4 కోట్ల రూపాయలు విలువ గల ప్రభుత్వ వరద కాలువ స్థలం కబ్జా చేసేందుకు చోటా నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. జంట పట్టణాల ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉంటే కె.టి రోడ్డు, లేబరుకాలనీ సమీపంలో గల కొండ కాలువను అధికార పార్టీకి చెందిన చోటా నాయకుడు మరో నాలుగు దిశల నాయకుల ప్రమేయంతో 4 కోట్ల రూపాయలు విలువైన కొండ కాలువ భూమిని స్వాధీనం చేసుకునేందుకు చదును చేయడం ఆందోళన కలిగిస్తోంది. తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ దిశలకు చెందిన నలుగురు నాయకుల ప్రమేయంతో చోటా వైకాపా నాయకుడు కాలువ భూమిని స్వాధీన యత్నం చేసుకోవడం విశేషం. అయితే ఈ సంఘటనలో విశేషమేమిటంటే ఇది పక్కాగా ప్రభుత్వ కాలువ భూమి, గతంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేసిన కె.భాస్కర్ హయాంలో ఈ భూమిని దక్కించుకునేందుకు పలాసకు చెందిన తిమడాన క్రిష్ణ, ఇప్పిలి సింహాచలంలు సొంతంగా పట్టాలు సృష్టించుకొని ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేశారు. దీనిపై ఆయన స్వయంగా రంగంలోకి దిగి ప్రభుత్వ భూమిని అప్పట్లో కాపాడారు. అయితే అప్పటి పరిస్థితులు ప్రస్తుత పరిస్థితులు వేరుగా ఉండడం, ప్రభుత్వ, ప్రైవేటు స్థలాలు ఎక్కడ కనిపించినా అక్కడ కొంతమంది వాలిపోయి తమదే అంటూ దొంగ పట్టాలు సృష్టించుకోవడం ప్రభుత్వ రికార్డుల్లో పేర్లు నమోదు చేసుకోవడం పరిపాటిగా మారిందనే విమర్శలున్నాయి. వీటిని అధికార జులుం ఉపయోగించుకొని పక్క జిరాయితీ నెంబరు వెసుకొని రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. సెంటి భూమి ఉన్నా కాపాడ లేకపోతే ఈ ప్రాంతంలో మాయమవ్వడం ఖాయమని ప్రజల్లో అపవాదు ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వ కాలువ భూమిగా ఉన్న లేబరుకాలనీకి, కె.టి రోడ్డుకు కలుపుకునే ప్రాంతంలో 4 కోట్ల రూపాయలు విలువైన 12 సెంట్ల ప్రభుత్వ భూమి ఉంది. వివాదాల కారణంగా దశాబ్దాల పాటు దీనిని ఎవరు ముట్టుకోలేదు. కానీ నాలుగు దిశల గల నాయకులు మాత్రం దీనిపై పట్టువీడవని విక్రమార్కులా విడవకుండా అసాధ్యమైనది సాధ్యం చేసి అమ్మకాలు చేసేందుకు మంతనాలు జరపడం విశేషం. మరో 180 రోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వీరి అడగాలు మితిమీరిపోతున్నాయని, వీరిని అడ్డుకట్ట వేసే వారు లేరని స్థానికులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా సింహాచలం కుమారుడు చోటా నాయకులతో చేయి కలిపి 100 అడుగుల పొడుగు, 25 అడుగుల వెడల్పు గల ఆ స్థలంను అమ్మకాలు జరిపేందుకు అంబటి కామేశ్వరరావుకు అప్పగించినట్లు తెలుస్తోంది. ఆయన నర్సిపురంనకు చెందిన పైల అప్పారావుకు అగ్రిమెంట్ ఇచ్చారని, ఆయన ద్వారా ఈ స్థలంను అమ్మకాలు జరిపేందుకు చోటా నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం. లేబరు కాలని నివాసులకు సంబంధించి స్థలం వెనుక భాగంలో 30 అడుగులు పొడుగు, 25 అడుగుల వెడల్పు గల స్థలంను కమ్యూనిటీ భవనం నిర్మించేందుకు ఆ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి అంబటి ఆనందరావుకు నిర్మాణ బాధ్యతలు అప్పగించేందుకు ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రభుత్వ కాలువల స్థలంను చోటా నాయకులు 4 కోట్ల రూపాయలకు అమ్మేందుకు ప్రయత్నాలు చేయడం అధికారులు కూడా ఈ విషయంలో మీనమేషాలు లెక్కలు వేయడం చూస్తుంటే భవిష్యత్‌లో ఆ ప్రాంతంలో పక్కా భవనం వెలిసినా ఆశ్చర్య పోనక్కర్లేదు.

డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాలు విడుదల : 49 శాతం మంది ఉత్తీర్ణత

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆరవ సెమిస్టర్ ఫలితాలను విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు మంగళవారం విడుదల చేశారు. ఈ పరీక్షలు 27 నుంచి జూలై 11వ తేదీ వరకు అలాగే ప్రాక్టికల్ పరీక్షలు జూలై 13 నుంచి 18వ తేదీ వరకు జరిగాయి . ఈ పరీక్షలకు బిఏ, బిఎస్సి, బీకాం, బి బి ఏ కోర్సులు అన్నింటిలో కలుపుకొని 11,884 మంది విద్యార్థులు హాజరు కాగా ఇందులో 799 మంది ఉత్తీర్ణులై 49 శాతం ఉత్తీర్ణత శాతం నమోదయింది ఫలితాలు వివరాలను జ్ఞానభూమి వెబ్ సైట్‌లో పొందుపరిచారు. ఈ ఫలితాలకు ఎలాంటి సందేహాలు ఉన్నా 15 రోజుల్లోగా పునః మూల్యాంకనానికి తగిన మూల్యం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ సిహెచ్ఎ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, ఎస్ ఉదయ్ భాస్కర్, డాక్టర్ సిహెచ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గరిమెళ్ళ ప్రెస్ క్లబ్‌ను తెరిపించాలి : ప్రముఖ రచయిత అట్టాడ డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జాతీయ గేయ కవిత సార్వభౌముడు, గరిమెళ్ళ సత్యనారాయణ పేరుతో నిర్మించిన ప్రెస్ క్లబ్ ను తెరిపించాలని ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం మూతబడిన ప్రెస్ క్లబ్ ఎదుట, ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తూ మీడియాతో మాట్లాడారు. నగరం నడిబొడ్డున ఉన్న ఈ ప్రెస్ క్లబ్ లో ఎన్నో సాంస్కృతిక, సామాజిక సమావేశాలు జరిగేవని, ఆర్థికంగా సామాన్యులకు ఇక్కడి సమావేశ మందిరం అందుబాటులో ఉండేదని చెప్పారు. ప్రెస్ క్లబ్ అంటే ఒక్క జర్నలిస్టుల సొత్తు మాత్రమే కాదని, ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల నిధులు కూడా ఉన్నాయని, జిల్లా కలెక్టర్లు కూడా సహకరించారని గుర్తు చేశారు. జర్నలిస్టు సంఘాల అనైక్యత వల్ల ఈ భవనం మూతపడటం చాలా విచారకరమన్నారు. సమరయోధుడు, కవి, రచయిత, జీవిత చరమాంకంలో జర్నలిస్టుగా పనిచేసిన గరిమెళ్ళ పేరుతో నిర్మించిన భవనాన్ని ఇలాంటి దుస్థితిలో చూడటం తన మనసుకు ఎంతో వేదన కలిగిస్తుందన్నారు. జర్నలిస్టు సంఘాల ప్రమేయం లేకుండా, సాహిత్య, సాంస్కృతిక, ప్రజా సంఘాలతో ఒక కమిటీ వేసి, దానికి ప్రెస్ క్లబ్ నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పాలని కలెక్టర్ ను కోరుతామన్నారు. కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ నల్లి ధర్మారావు మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ తెరవడానికి లీగల్ గా ఎటువంటి ఆటంకాలు లేవని స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాల ప్రమేయం లేకుండా, జిల్లా కలెక్టర్ ఆమోదించిన ఈ కమిటీ అయినా, ప్రెస్ క్లబ్ నిర్వహణ బాధ్యతలు స్వీకరిస్తే తమ యూనియన్ కు ఎటువంటి అభ్యంతరం లేదని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం ఈశ్వరరావు, స్వామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంవీ మల్లేశ్వర రావు, ఇస్మఫ్ జిల్లా సెక్రెటరీ. జీవీ

నాగభూషణరావు, న్యాయవాదుల సంఘం ప్రతినిధి పొడుగు రాజు, సామ్నా జిల్లా నాయకులు ఎస్ నవచైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఆలరించిన వయోలిన్ యుగలం కచేరి

విశాలాంధ్ర -కవిటి: మండలంలోని జగతి వీరాంజనేయ స్వామివారి దేవాలయ ప్రాంగణంలో బి జె ఎన్ సంగీత పాఠశాల విద్యార్థులచే వయోలిన్ యుగలం కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వయోలిన్ విద్వాంసులు వరుణ్ సాయి(శేష సాయి), లహరి (అక్క రాయి), మృదంగ విద్వాంసులు సుసరాపు లక్ష్మి గణపతి శర్మ చే ఏర్పాటుచేసిన కచేరి సంగీత ప్రియులకు ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాదరావు, గ్రామస్తులు సీతారామ మూర్తి నాయుడు,పూడి హరి నారాయణ, పూడి బాలయ్య,తామరాల హరినాథ్, బార్ల జగన్నాథం తో పాటు పలువురు కళాకారులను ఘనంగా సత్కరించారు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జగతి గ్రామస్తులతోపాటు ఉద్దానం కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వై.జి. పుట్టుగలో కూలిన భారీ వృక్షం

- రెండు ఇల్లుకు తీవ్ర నష్టం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని యర్ర గోవింద పుట్టుగ గ్రామంలో ఒక భారీ వృక్షం కూలి రెండు పేద కుటుంబాలు నివాసం ఉంటున్న రేకులు ఇల్లు పై కూలి తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగలేదు కానీ, ఆస్తి నష్టం భారీగా జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన ఇంఛార్జి దాసరి రాజు ఘటనా స్థలానికి చేరుకొని నష్టం వాటిల్లిన బాధితులను పరామర్శించారు.గతంలో ఇలాంటి భారీ వృక్షాలు ప్రజలు నివాసం ఉంటున్న దగ్గర తొలగించమని జనసేన పార్టీ డిమాండ్ చేశారు. వెంటనే కవిటి తాసిల్దార్ శేఖర్ కు ఈ విషయమై ఆ కుటుంబాల్ని ఆదుకోవాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి సహాయం అందేలా కృషి చేస్తామని అన్నారు. నివాసం కోల్పోయిన ఆ నిరుపేదలకు తక్షణ చర్యలు కింద వారికి రేకులు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని,భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు

పునరావృతం కాకుండా ప్రమాదకర వృక్షాలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దుగాన దివాకర్, రోకళ్ళ భాస్కర్, బడగల రామకృష్ణ, తలగాన ఈశ్వర్ రావు, జోగారావు, ఓం సాయి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో యుపీఐ ఆధారిత చెల్లింపులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలంలోగల 27 గ్రామసచివాలయాల్లో బుధవారం నుంచి యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) ఆధారిత లావాదేవీలు జరుగుతాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. ఫణీంద్రకుమార్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావులతో కలిసి యుపీఐ ఆధారిత చెల్లింపులు విధానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సులభమైన డిజిటల్ చెల్లింపులను నిర్ధారించే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం వార్డు మరియు గ్రామ సచివాలయాల్లో యుపిఐ ఆధారిత లావాదేవీలను ప్రారంభించిందన్నారు. ఈ కొత్త చెల్లింపుల వ్యవస్థ తక్షణ, సురక్షితమైన కాంటాక్ట్‌లెస్ చెల్లింపులను నిర్ధారిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బూత్ కమిటి ఇన్‌చార్జ్ సింగుపురం వినోద్, ఎంపీటీసీ పంకు లక్ష్మీరాము, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానితో ముచ్చటించిన కాంతమ్మ

విశాలాంధ్ర-పొందూరు: ఢిల్లీలో ఎర్రకోటపై జరుగుతున్న 17వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానమందుఉన్న పొందూరు పట్టణానికి చెందిన 70 ఏళ్ళ ఖాదీ వడుకు కార్మికురాలు జల్లేపల్లి కాంతమ్మకు ప్రధాని నరేంద్ర మోదీతో కాసేపు ముచ్చటించే అరుదైన అవకాశం లభించింది. ఉదయం ప్రత్యేక గ్యాలరీలో కూర్చున్న సమయంలో వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ కాంతమ్మను అధికారులు పరిచయం చేశారు. ఆప్యాయం గా పలకరించిన మోదీ కాసేపు ఖాదీ ప్రత్యేకతపై ముచ్చటించారు. ఖాదీనేత కార్మికుడు బల్ల భద్రయ్యకు, ప్రధానిని కలిస్తే అవకాశం వచ్చింది. ఎర్రకోటపై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆసీనులయ్యే అవకాశం పొందిన నేత కార్మికుడు బల్ల భద్రయ్య. సతీమణి లక్ష్మి, వడుకు కార్మికురాలు కాంతమ్మలు ఎర్రకోటపై ఫొటోలకు దిగారు.

ఎట్టకేలకు భగత్సింగ్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-పొందూరు: స్వాతంత్ర్య సమరవీరులు, దేశభక్తుల విగ్రహావిష్కరణలకు ప్రతీ ఒక్కరు పూర్తి సహాయసహకారాలు అందివ్వాలని జనసేన పార్టీ ఆముదాలవలస నియోజక వర్గం ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ అన్నారు. మండలకేంద్రం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో జనసేన కార్యకర్తలు నిర్మించిన స్వాతంత్ర్య సమరయోధుడు భగత్సింగ్ విగ్రహాన్ని ఎట్టకేలకు ఎన్నో అవాంతరాల తరువాత మంగళవారం ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల వంటి మహానుబావుల విగ్రహావి ష్కరణను రాజకీయాల కతీతంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా విగ్రహం ఏర్పాటుకు ఇటీవల విద్యుత్ఘతం. తో మృతిచెందిన గొర్లె వసంతకుమార్ కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కార్యకర్త రాజేష్ మండల జనసేన అధ్య క్షులు పై రమణ, స్థానిక జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ పద్మ ప్రకాష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల అధ్యక్షురాలు కడియాల పద్మ ప్రకాష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదిన పురస్కరించుకొని అభిమానులు ఏర్పాటు చేసిన కేకును ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ చేతుల మీదుగా కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకొని మండలంలోని వివిధ శాఖ అధికారులు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, స్వచ్ఛభారత్ డైరెక్టర్ కృష్ణారావు రౌలో, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య, ఎఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎన్పీ నారాయణస్వామి, ఎంఈఓ ధనుంజయ మజ్జి, ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రహి వైయస్సార్సిపి నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం

విశాలాంధ్ర-టెక్కలి: ఇది వరకు నమోదు చేయబడిన ఎక్సైజ్ కేసులో సీజ్ చేయబడ్డ 1 కార్, 5 మోటార్ సైకిల్ వాహనాల ను బహిరంగంగా వేలం వేయబడునని ఆసక్తి గల అభ్యర్థులు బుధవారం ఉదయం 10 గంటలకు టెక్కలి పోలీస్ స్టేషన్ ఆవరణలో హాజరుకావాలని టెక్కలి ఎస్ ఐ ఎస్. రామకృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

పశువులకు సేవలందిండంలో డాక్టర్ కిరణ్ కుమార్‌కు మొదటి స్థానం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: పాడి రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ పశువులకు సేవల అందించటంలో జిల్లా, మండలంలో కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ మొదటి స్థానమని, ఆయన చేసిన శస్త్రచికిత్సలతో పశు వైద్యశాఖకు రాష్ట్ర, జిల్లాలో మంచి పేరును తీసుకువచ్చారని స్థానిక పశువైద్య సహాయసంచాలకులు డాక్టర్ మందా లోకనాథం కొనియాడారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కోటబొమ్మాళి ప్రాంతీయ పశువుల అసుపత్రిలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా పశుసంవర్ధకశాఖ పనితీరులో మొదటి స్థానంలో ఉందని అందులో కోటబొమ్మాళి మండలంకూడా ఉండడం సంతోషకమన్నారు. వీటికి కారణమైన కురుడు పశువైద్యాధికారి కిరణ్‌కుమార్‌కు ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లాసంచాలకులు చేతులు మీదుగా ప్రోత్సాహక పత్రంను డాక్టర్ కిరణ్‌కుమార్‌కు అందజేసి అభినందనలు తెలియజేశారు. అలాగే పశు సంచార వాహనంలో పనిచేస్తున్న డాక్టర్ పైల మైత్రి, గోపాల మిత్రగా సేవలందిస్తున్న కోట ధర్మారావు దంపతులని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిమ్మాడ పశు వైద్యాధికారి డా.కురువ వెంకటేష్, తిలారు పశువైద్యాధికారి డా.మెండ ప్రజ్ఞచైతన్య, జలుమూరు పశువైద్యాధికారి డా.ముద్దాడ దీప్తి మరియు కోటబొమ్మాళి, జలుమూరు మండల పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖ్యాతి ఫౌండేషన్ వృద్ధ జనాశ్రమానికి రెండు చక్రాల కుర్చీలు వితరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : ద్వారకానగర్‌లో, వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్న ఖ్యాతి ఫౌండేషన్ వృద్ధ జనాశ్రమానికి రెండు చక్రాల కుర్చీలను కొన్ని స్వచ్ఛంద సంస్థలు కలసి అందించటం అభినందనీయమని ఎలక్ట్రానిక్స్ మీడియా అధ్యక్షులు శాశపు. జోగినాయుడు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రోజు నిత్యసేవలు చేస్తున్న కొన్ని స్వచ్ఛంద సంస్థలు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సేవలో భాగంగా వృద్ధులకు అవసరమైన కుర్చీలను, ఫలాలను అందించటం, ఇందులో నన్ను కూడా భాగస్వామిని చెయ్యటం హర్షణీయమన్నారు. అనంతరం ఖ్యాతి ఫౌండర్ శ్రావణి మాట్లాడుతూ మానవతా దృక్పథంతో దాతలు ముందుకు వస్తే మరికొంత సేవలు చెయ్యగలమన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ ఫౌండేషన్ అధ్యక్షులు సత్య సాయి, జాడ. సాయి, సెక్రటరీ కే.శివ, సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు పొడుగు. చరణ్, మధు, లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం. సునీల్, జె.సి.ఐ గ్రీన్ సిటీ అధ్యక్షులు మని శర్మ, చేయూత మేమున్నాము అధ్యక్షులు వైశ్యరాజు. వెంకట లక్ష్మి, మదర్స్ లవ్ అధ్యక్షులు సుప్రజ రౌత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

- 49 శాతం మంది ఉత్తీర్ణత

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆరవ సెమిస్టర్ ఫలితాలను విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు మంగళవారం విడుదల చేశారు. ఈ పరీక్షలు 27 నుంచి జూలై 11వ తేదీ వరకు అలాగే ప్రాక్టికల్ పరీక్షలు జూలై 13 నుంచి 18వ తేదీ వరకు జరిగాయి . ఈ పరీక్షలకు బిఏ, బిఎస్సి, బీకాం, బి బి ఏ కోర్సులు అన్నింటిలో కలుపుకొని 11,884 మంది విద్యార్థులు హాజరు కాగా ఇందులో 799 మంది ఉత్తీర్ణులై 49 శాతం ఉత్తీర్ణత శాతం నమోదయింది ఫలితాలు వివరాలను జ్ఞానభూమి వెబ్ సైట్ లో పొందుపరిచారు ఈ ఫలితాలకు ఎలాంటి సందేహాలు ఉన్నా 15 రోజుల్లో గా పునః మూల్యాంకనానికి తగిన మూల్యం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ సిహెచ్ఎ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, ఎస్ ఉదయ్ భాస్కర్, డాక్టర్ సిహెచ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్య రైతుల పొలం గట్లపై బహుళ పంటలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండలంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా సీడ్ టు సీడ్ కాంపాక్ట్ బ్లాక్ లో ఉన్న రైతుల వరి పొలం గట్ల పై కంది, బంతి పలు రకాల కూరగాయలను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వేయించారు. ఈ సందర్భంగా సిబ్బంది అయన నక్క చిరంజీవి మాట్లాడుతూ కాంపాక్ట్ బ్లాక్ లో పూర్తి గా పదిహేను ఎకరాల విస్తీర్ణంలో గట్లు పై బహుళ పంటలు వేయించామని అన్నారు. పూర్తిగా బహుళ పంటలతో మూడు ఎస్ టు యస్ కాంపాక్ట్ బ్లాక్ లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, కృష్ణవేణి, లక్ష్మి, జానికిరామ్ పాల్గొన్నారు.